జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
ఆదివారం | 26 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 5





## జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేతలు



5 లో

# స్వీయ గణనపై కలెక్టర్ మార్గదర్శనం

జిల్లా కలెక్టర్ కె. హైమావతి




సిద్ధిపేట, ఏప్రిల్ 25 , (ప్రజా జ్యోతి): భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్-2027లో భాగంగా జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను నిర్ణీత తేదీల్లో పద్ధతిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సెన్సస్-2027 ప్రక్రియలో మిగతా 2లో..

# ఉద్యోగ మిత్ర జాబ్ మేలా విజయవంతం

## 624 మందికి ఉద్యోగాలు




సిద్ధిపేట, ఏప్రిల్ 25 , (ప్రజాజ్యోతి):సిద్దిపేట జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో పోలీసు శాఖ నిర్వహించినసిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర మెగా జాబ్ మేళా 2026 శనివారం విజయవంతంగా ముగిసింది. స్థానిక పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా యువత భారీగా హాజరై విశేష స్పందన చూపారు .ఈ జాబ్ మేళాలో సుమారు 65 మిగతా 2లో..

# భూములన్నీ తాతలనాటివే

- ఆస్తి తగాదా విషయంలో మంత్రి పేరు దురదృష్టం
- అందరికి సమానంగా పంచిచ్చారు
- కబ్జా అనే పుకార్లు నమ్మొద్దు
- అన్నీ అబద్దాలు.. ఆ పై దాడులు
- నమ్మకంతో బాలాజీ రియల్ ఎస్టేట్ వారికి విక్రయం




సిద్ధిపేట అర్బన్,ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): తాతల నుండి వంశపారంపర్యంగా వచ్చిన భూములే...కబ్జా అంటూ వస్తున్న పుకార్లు నమ్మొద్దు.. మంచి ధర వచ్చిందనే అమ్ముకున్నాం... సంబందం లేకుండా మంత్రిని బద్నాం చేయటం తగదని రాగం వెంకటేష్ యాదవ్ (వరంగల్ వాసులు) పేర్కొన్నారు.మండలం రంగాధాంపల్లి సమీపంలోని మైత్రివనం ప్రాంతంలో గల భూ తగాధ విషయం లో రాజకీయ ప్రమేయం ఉందంటూ ఒక మంత్రి పేరు రావడం దురదృష్టకరమని భూ తగాధలో ఉన్న బాధితులు తెలిపారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మిగతా 2లో..

# బాబాల వేషంలో మోసం

## ఇద్దరు మైనర్ల అరెస్టు

చిన్నకోడూరు,ఏప్రిల్25, (ప్రజాజ్యోతి):మాచాపూర్ గ్రామంలో బాబాల వేషంలో వచ్చి మాయమాటలతో బంగారం దోచుకున్న మైనర్ లైన్ నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుంచు లక్ష్మి (46) తన ఇంటిలో ఒంటరిగా నివసిస్తోంది. ఆమె భర్త ఉపాధి నిమిత్తం దుబాయ్లో ఉండగా, కూతురు తేజ, అల్లుడు రవీందర్ అదే గ్రామంలో ఉంటున్నారు.గతగురువారం ఉదయం రవీందర్ బయటకు వెళ్లిన సమయంలో లక్ష్మి తన కూతురు మనవళ్లతో ఇంటి ముందు కూర్చొని ఉండగా ఇద్దరు మైనర్లు బైై వచ్చి మేము బాబలమంటూ పరిచయం చేసుకున్నారు.మీ ఇంటికి దోషం ఉంది పూజ చేయకపోతే ప్రాణహాని జరుగుతుందని బంగారంతో పూజ చేస్తే శుభం కలుగుతుంది అంటూ భయపెట్టి బాధితురాలిని నమ్మించారు. పైసలు లేదా బంగారం ఇవ్వమని అడగటంతో డబ్బులు లేవని చెప్పగా చెవుల్లో ఉన్న బంగారు కమ్మలను తీసుకున్నారు.పూజ పేరుతో బియ్యం, ఉల్లిగడ్డలతో పూజలంటూ నాటకం ఆడి బాధితులను కళ్ళు మూసుకోమని బంగారం తీసుకొని పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా, సీఏస్ సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి అర తులం బంగారు కమ్మలు, ఒక బైకు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరు గ్రామానికి చెందిన కొండపల్లి శివ (17), కడమంచి శ్రావణ్ కుమార్ (17)గా గుర్తించారు.

**మాయమాటలు నమ్మొద్దు..చిన్నకోడూరు పోలీసులు**

అపరిచితుల మాయమాటలకు లోబడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మూఢనమ్మకాలను నమ్మకూడదని పోలీసులు సూచించారు.

## దొంగలను పట్టుకున్న ములుగు ఎస్ఐ

### అభినందించిన సీఐ రవి రాజు






ములుగు,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) ములుగు మండల పరిధిలోని కొట్టాల గ్రామ శివారులో గల ఇంటిగ్రేటెడ్ క్లీన్ రూమ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో దొంగిలించబడ్డ పాలిక్యాప్ కాపర్ బెండలు దొంగతనం చేసిన వ్యక్తులను ములుగు, మర్కుక్ ఎస్సైలు రఘుపతి, దామోదర్ లు కలిసి పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే గత నెల 27వ తేదీ రాత్రి సమయంలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ రూమ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ లో సెక్యూరిటీగా పనిచేస్తున్న శ్రీ పవిత్ర బోరా అత్యాశతో ఆ కంపెనీలో ఉన్న కాపర్ బెండల్ అమ్మేసి డబ్బులు సొమ్ము చేసుకుందామన్న ఆలోచనతో కంపెనీల సమీపంలో గల కర్కపట్ల గ్రామానికి చెందిన తరుణ్ అనే పాత సామాన్లు కొనుగోలు చేసే వ్యక్తితో చేతులు కలిపి తరుణ్ వద్ద ఉన్న జితో వాహనంలో రెండు దపాలుగా కాపర్ బెండల్స్ ను దొంగి లించి స్క్రాప్ షాప్ లో పెట్టి కొద్ది రోజుల తర్వాత వేరే దుకాణంలో అమ్మడానికి జితో వాహనంలో తీసుకు వెళుతుండగా కొట్టాల సమీపంలో ములుగు పోలీసులు తరుణ్ ని పట్టుకొని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు కంపెనీలో పని చేస్తున్న సెక్యూరిటీ పవిత్ర బోరా తప్పించుకొని పరారీలో ఉన్నాడని తెలిపారు.ఈ బెండల్స్ యొక్క మార్కెట్ విలువ సుమారుగా 15 లక్షల కలిగి ఉంటాయని చెప్పారు.దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఇద్దరు ఎస్ఐలు సిబ్బందిని గౌరారం రూరల్ సీఐ రవిరాజు అభినందించారు.

# భూములన్నీ తాతలనాటివే

మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ మిగతా కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు. రంగాధాంపల్లి శివారు మైత్రివనం సమీపంలో గల సర్వేనెంబర్ 974,975,978,988,1005,1006 సర్వే నెంబర్లకు సంబంధించి గత కొంతకాలంగా వస్తున్న రాజకీయ ఆరోపణలు కేవలం తప్పుదారి పట్టించడానికి మాత్రమేనని ఇందులో ఎవరి ప్రమేయం లేదని తమ ఆస్తిని తామే ఇష్టపూర్వకంగా అమ్ముకున్నామన తెలిపారు. రాగం మల్లయ్యకు ఐదుగురు కుమారులు ఉంటే ఒకరు సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్నారని నలుగురు వరంగల్ పరిధిలో నివాసం ఉంటున్నారని తెలిపారు. 1992 వ సంవత్సరంలో భూ అసలు యజమాని రాగం మల్లయ్య చనిపోయే నాటికి సుమారు 28 ఎకరాల భూమి ఉంది అని అది తమ కుమారులైన ఐదుగురికి సరి సమానంగా పంచి ఆ కాలంలోనే అందరికీ పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య తమకు వచ్చిన ఐదు ఎకరాలతో పాటు మిగిలిన నలుగురి కుమారుల ఆస్తిని కూడా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకున్నాడని వారు ఆరోపించారు. అంతేకాకుండా అనేకసార్లు మిగిలిన నలుగురి కుమారులకు ఇక్కడ స్థలం లేదని గొడవలకు దిగినప్పుడు నలుగురి వద్ద ఉన్న పాస్ బుక్ , డాక్యుమెంట్స్ ను సుమారు 1998 నుండి ఇప్పటివరకు అనేకసార్లు అధికారులకు సమర్పించి క్లియరెన్స్ ఆర్డర్స్ తీసుకున్నట్లు వారు తెలిపారు. అయినప్పటికీ దౌర్జన్యం చేస్తూ గొడవలకు దిగుతూ సర్వేకు వచ్చిన అధికారులపై దాడులు చేస్తూ రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులు వారి కుమారులు నానా హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిలో ముగ్గురు కుమారులు 2007వ సంవత్సరంలో తమ అవసర నిమిత్తం తమ పాలుకు వచ్చిన భూమిలోనుండి ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆరు ఎకరాలు అమ్ముకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న నలుగురు కుమారుల ఆస్తిని సుమారు 15 ఎకరాలు తమకు నమ్మకం ఉన్న బాలాజీ రియల్ ఎస్టేట్ పేరిట ఉన్న సంస్థకు అమ్ముకున్నామని తెలిపారు. ఏ అధికారి ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నాడని తమకు సంబంధం లేదని ఒక రియల్ ఎస్టేట్ సంస్థ అన్న నమ్మకంతోనే ఆస్తిని విక్రయించామని పదేపదే రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావించడం దురదృష్టకరమని ఇది సమంజసం కాదని తెలిపారు. తమ ఆస్తిని ఎవరు కబ్జా చేయలేదని తాత ముత్తాతల నుండి వచ్చిన ఆస్తిని వారసత్వంలో భాగంగానే ప్రభుత్వం ఇచ్చిన క్లియరెన్స్ ఆర్డినెన్స్ కాపీల ఆధారంగానే తమ ఆస్తిని విక్రయించుకున్నామని తెలిపారు. సిద్దిపేటలో నివాసముంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రస్తుతం సిద్దిపేట పరిధిలో ఉన్న 15 ఎకరాలతో ఎటువంటి సంబంధం లేదని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. తాము కబ్జాలో లేమని అనే మాట అవాస్తవమని కబ్జాలోనే ఉన్నామని సర్వేయర్ తో బౌండరీ కూడా చేయించుకున్నామని అన్నీ పూర్తయిన తర్వాతనే స్థలాన్ని విక్రయించామని తెలిపారు. వరంగల్, సిద్దిపేట పరిధిలో రాగం మల్లయ్య అయిదుగురి కుమారులకు సమాన ఆస్తులు ఉన్నాయని అందులో భాగంగానే మిగిలిన నలుగురు కుమారులు సిద్దిపేటలో తమకు వచ్చిన స్థలాన్ని విక్రయించుకున్నామని ఎవరి ఆస్తిని అక్రమంగా తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో బాధితులు రాగం ఆంజనేయులు యాదవ్,లెదండి సులోచన యాదవ్,ముద్దం లలిత యాదవ్,మదిగాని అనురాధ యాదవ్,పెద్దపులి రేవతి యాదవ్,తెల్జీరు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే

## రైతులకు మద్దతు ధర

### ఏఎంసీ ఛైర్మన్ పులి కృష్ణ,

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్

బెజ్జంకి ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్ అన్నారు. మండలంలోని కల్లేపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఆధ్వర్యంలో, గ్రామసర్పంచ్ బిగుళ్ల మోహన్ తో కలిసి వారు శనివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరబెట్టుకొని, కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ శేషి వినీత్, కాంగ్రెస్ నాయకులు పర్శ సంతోష్, ఎర్రల రాజు, బైర రాజేందర్, గాజె శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, ఐకెపి ఏపిఎం పరశురాములు, సీసీ సారయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణనపై కలెక్టర్ మార్గదర్శనం

మొదటి పేజీ తరువాయి..

భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయ గణన పై తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 26న ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులకు ముందస్తు సమాచారం అందించి, వారి నివాసాల్లోనే అధికారిక వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎమ్యునరేషన్ మరియు జియో ట్యాగింగ్ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఎమ్యునరేటర్లకు ఇప్పటికే రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చామని పేర్కొంటూ, ప్రతి మండలంలో గ్రామాల వారీగా సర్పంచ్లు, ప్రముఖులు, మహిళా సంఘాల నాయకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి స్వీయ గణన చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఛైర్పర్సన్లు, కౌన్సిలర్ల సహకారంతో ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ స్వగృహాల వద్ద స్వీయ గణన పూర్తి చేయాలని తెలిపారు.ఈ డిజిటల్ విధానం ద్వారా ప్రజలు ఇంటి వద్ద నుంచే సులభంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కలుగుతుందని, దీనివల్ల గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, వేగంగా సాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సెన్సస్-2027ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూ, రోజువారీ లక్ష్యాల ప్రకారం ఈ నెల 30లోగా పూర్తి చేయాలని తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మిత్ర జాబ్ మేళా విజయవంతం

మొదటి పేజీ తరువాయి..



ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగా ల్లో ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఐటీ, ఫార్మా, టెక్నికల్, స్కిల్ వర్క్, సేల్స్ అండ్ సర్వీసెస్ వంటి విభాగాల్లో అవకాశాలు కల్పించగా, 2000 మందికి పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. అందులో 624 మంది ఎంపికై ఉద్యోగాలు పొందడం ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రత్యేకతగా నిలిచింది. మహిళా అభ్యర్థులు కూడా గణనీయ సంఖ్యలో ఎంపిక కావడం విశేషంగా చెప్పుకోదగిన అంశం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పోలీసు శాఖ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడాన్ని కూడా ముఖ్య కర్తవ్యంగా భావిస్తున్నామని తెలిపారు. 'ఉద్యోగ మిత్ర' కార్యక్రమం యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని, ఒకే రోజులో 624 మందికి ఉద్యోగాలు లభించడం ఆనందకరమన్నారు.ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ అవకాశాన్ని కల్పించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవగాహన పెరిగిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వందన లో హై రిస్క్ ప్రసవం

### తల్లిబిడ్డలు క్షేమం

### వైద్యురాలికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



సిద్దిపేట అర్బన్, ఏప్రిల్25(ప్రజా జ్యోతి): గుండె సంబంధిత సమస్యతో ఉండి ప్రసవం కోసం వచ్చిన నిండు గర్భిణికి శ్రీ వందన వైద్యురాలు బొజ్జ వందన హై రిస్క్ ప్రసవం చేశారు. ఆస్పత్రి మేనేజర్ నాగారాజు మాట్లాడుతూ గర్భిణి గతం నుండి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న ఆస్పత్రి వైద్యులు హైదాబాద్ పట్టణానికి వెళ్లాలని సూచించడంతో సిద్దిపేటలోని శ్రీ వందన ఆసుపత్రి ని సంప్రదించడంతో గర్భిణి రిపోర్టులు పరిశీలించి హై రిస్క్ ప్రసవం గుర్తించడం జరిగిందని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి శనివారం నిండు గర్భిణికి హై రిస్క్ ప్రసవం నిర్వహించామని మగ బిడ్డకు జన్మనివ్వగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. వైద్యురాలు బొజ్జ వందన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కంటే తక్కువ ఖర్చుతో హై రిస్క్ ప్రసవాలు నిర్వహించి ప్రజల్లో సుస్థిర స్థానం పొందుతున్నట్టు తెలిపారు.ఈ నెలలో నాలుగు సాధారణ ప్రసవాలు నిర్వహించామని..హెచ్ఐవీ,హిస్టోరక్టమీ వీడీఆర్ఎల్ కలిగిన ప్రసవాలు,ట్యూబెక్టమీ వంటి రిస్క్ కేసులను తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హై రిస్క్ ప్రసవాన్ని నిర్వహించి తల్లిబిడ్డను క్షేమంగా అందించిన వైద్యురాలు బొజ్జ వందన,ఆస్పత్రి సిబ్బందికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

### బిఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేష్ చేతుల మీదుగా పంపిణీ



కొమురవెల్లి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన మాక్యల రిత్విక తండ్రి: ఆంజనేయులుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.12,000 ముఖ్యమంత్రి సహాయ నిధి (ఇఖఊ) చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ అందజేశారు.ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు గజ్జె వెంకటేష్ పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరివేద మహిపాల్ రెడ్డి నియామకం



బెజ్జంకి ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా, మండలంలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన కరివేద మహిపాల్ రెడ్డి మరోసారి నియామకం అయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నూతన కమిటీని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కరివేద మహిపాల్ రెడ్డిని రెండవసారి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు తెలిపారు. తన నియామకం పట్ల కరివేద మహిపాల్ రెడ్డి స్పందిస్తూ, పార్టీలో తన సేవలను గుర్తించిన అధిష్టానంకు, తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు, కేంద్రమంత్రులు బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మినర్సయ్య, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం పట్ల మండల, జిల్లా, రాష్ట్ర బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, మహిపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# లేటు వయస్సులో గర్భం



### పరువు కోసం పసి ప్రాణం బలి

### ఆర్.ఎం.పి సాయంతో అబార్షన్

హుస్నాబాద్,ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):పెళ్ళైన పిల్లలుండగా గర్భం దాల్చటంతో పరువు పోతుందని పసిగుడ్డును నీటికాలువలో పడవేసిన మాతృత్వానికే మాయని మచ్చ తెచ్చిన సంఘటన అక్కేన పేట మండలం కేశనాయక్ తండాలో చోటుచేసుకుంది.పరువు పోతుందనే పిచ్చి భయంతో కన్నబిడ్డను నీటి కాలువలో పడేసి ప్రాణాలు తీశారు తల్లిదండ్రులు. ఈ దారుణ ఘటనకు సహకరించిన ఆర్.ఎం.పిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలిం చినట్లు హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అక్కన్నపేట మండలం కేశనాయక్ తండాకు చెందిన బానోతు లక్ష్మికి లేటు వయస్సులో గర్భం దాల్చింది. అప్పటికే ఆమె కూతుర్లకు పెళ్లిళ్ల కావడంతో, ఈ విషయం బయటకు తెలిస్తే ఊరిలో పరువుపోతుందని దంపతులు భయపడ్డారు. ఎలాగైనా ఆ గర్భాన్ని తొలగించుకోవాలని లక్ష్మి, రాజు దంపతులు నిర్ణయించుకున్నారు. వెంటనే కుందానవానిపల్లికి చెందిన ఆర్.ఎం.పి వంశీని సంప్రదించారు. అతను ఇచ్చిన అబార్షన్ టాబ్లెట్స్ వేసుకోగా, లక్ష్మికి బ్రతికి ఉన్న శిశువు జన్మించింది. అయితే పరువు పోతుందన్న భయం నిందితులను వదలలేదు. శిశువును ఎలాగైనా అంతం చేయాలని నిర్ణయించుకున్న దంపతులు, అప్పుడే పుట్టిన పసికందును ఇంటి సమీపంలోని నీటి కాలువలో పడేశారు. ప్రవాహానికి పసికందు నీటిలో మునిగి అక్కడికక్కడే చనిపోయింది. గత సంవత్సరం జూలై 29న కేశనాయక్ తండా శివారులోని వాగులో పసికందు మృతదేహం కొట్టుకురావడాన్ని స్థానికులు గుర్తించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదుతో అక్కన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హుస్నాబాద్ సి.ఐ కె. శ్రీను, అక్కన్నపేట ఎస్.ఐ సి.హెచ్. ప్రశాంత్ బృందం సుదీర్ఘంగా విచారణ జరిపింది. డి.ఎన్.ఏ.ఫలితాలు వచ్చాక నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. శిశువు మృతికి కారణమైన తల్లీదండ్రులు బానోతు లక్ష్మి, రాజులతో పాటు, అనుమతి లేకుండా అబార్షన్ టాబ్లెట్స్ ఇచ్చి దారుణానికి సహకరించిన ఆర్.ఎం.పి వంశీని అరెస్ట్ చేశామని తెలిపారు. వీరిని రిమాండ్కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

# కెసిఆర్ హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం



నంగునూరు,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శనివారం నాడు టిఆర్ఎస్ మండల నాయకులు ఆధ్వర్యంలో కేసీఆర్ హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు అవతలి గ్రామాల చెరువులకు కాళేశ్వర జలాలు రావడంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీమంత్రి హరీష్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ హరీష్ రావుల కృషి ఫలితమే ఈరోజు వాగు అవుతలి గ్రామాలకు కాళేశ్వరం జలాలు వచ్చాయని కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం ద్వారానే తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి పి ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్ బయలు తిరుపతి నాగేంద్రం లతో తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయం

### సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గంప రవి గుప్తా



దౌల్తాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం సమాజానికి గౌరవాన్ని పెంచే చారిత్రక నిర్ణయమని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గంప రవి గుప్తా, శ్రీ గణేష్ ఆగ్రో కెమికల్ యజమాని గంప సతీష్ కుమార్ పేర్కొన్నారు.శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు.వాసవి మాత సేవా సిద్ధాంతం సమాజానికి మార్గదర్శకంవారు మాట్లాడుతూ వాసవి మాత ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించి అహింసా మార్గాన్ని అనుసరించి సమాజంలో శాంతి, సమానత్వం, ధర్మబోధలను వ్యాప్తి చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె త్యాగం, సేవా భావం, ధార్మిక నిబద్ధత తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.రాష్ట్ర పండుగగా గుర్తింపు చారిత్రక నిర్ణయంవాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ద్వారా ఆర్యవైశ్య సమాజానికి ప్రభుత్వ స్థాయిలో గుర్తింపు లభించిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వాసవి జయంతి వేడుకలు మరింత వైభవంగా, ఘనంగా జరగనున్నాయని పేర్కొన్నారు.యువతకు సాంస్క ృతిక ప్రేరణఈ నిర్ణయం యువతలో సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యం, సేవా భావం పెంపొందించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ వాసవి మాత ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముగింపుఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లోనే మద్దతు ధర లభ్యం

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్



సిద్దిపేటఅర్బన్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకొని సద్విని యో గం చేసుకోవాలని మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు తమ పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలని

# జయప్రదం చేయాలి

### గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగరవేయాలి

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు




సిద్దిపేటఅర్బన్ ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలను విజయవంతం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు.శనివారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సిఐటియు సిద్దిపేట నియోజకవర్గం స్థాయి సమావేశానికి చుక్కారాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే మే ఒకటో తేదీన ప్రపంచవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన దినంగా మనం జరుపుకుంటున్నాం. 1886 సంవత్సరానికి పూర్వం ప్రపంచవ్యాప్తంగా 18 గంటల పని విధానం అమల్లో ఉండేదని నాడు కార్మిక వర్గం శ్రమ దోపిడి నుండి విముక్తి చేయడానికి మొట్టమొదటిసారిగా అమెరికా నడిబొడ్డులో హే మార్కెట్లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పెట్టుబడిదారి వర్గానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సందర్భంగా వారిపై విరోచితంగా మార్పులు జరపడం మూలంగా ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి వచ్చారని దీన్ని చూసినా పెట్టుబడిదారు వర్గం వెనక్కి తగ్గి 8 గంటల పని విధానాన్ని అమలు చేస్తామని చెప్పారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఎనిమిది గంటల పని విధానం ప్రపంచ వ్యాప్తంగా అమలవుతుందని నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దుతో మేడే పోరాట స్ఫూర్తికి విఘాతం కలిగించే పద్ధతిలో చట్టంలో మార్పు చేసిందని ఆనాటి పరిస్థితులే మళ్ళీ తిరిగి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా పెట్టుబడుదారులకి మలచడానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇలాంటి విధానాన్ని కార్మిక వర్గం ఐక్యతతో వెనక్కి కొట్టాలని పిలుపు నిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా జరుగుతున్న క్రీడోత్సవాలు సంస్క ృతిక కార్యక్రమాలను కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మేడే రోజున గ్రామ గ్రామాన వాడవాడల జెండా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల కనకయ్య జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జన గణన కిట్ల పంపిణీ



బెజ్జంకి ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): జన గణన కార్య క్రమం 2027 నేపథ్యంలో, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పా ఠశాలలో నిర్వహించిన మూ డు రోజుల శిక్షణ కార్యక్రమం



శనివారం ముగిసింది. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో జన గణనలో పాల్గొనే ఎన్యుమరే టర్లు, సూపర్ వైజర్ లకు జన గణన నిర్వహణ పై అవగాహన కల్పించారు. అనంతరం వారికి అవస రమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.శ్రీకాంత్, శిక్షకులు మనోహర్ రెడ్డి, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి తిప్పరవేణి రాజయ్య అకాల మరణం





బెజ్జంకి ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): చేపల వేటకు వెళ్లిన వ్యక్తి, తిరిగిరాని లోకానికి చేరిన విషాదకర ఘ టన మండలంలోని గు గ్గిళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం, మండలంలోని గుగ్గిళ్ల గ్రా మానికి చెందిన తిప్పరవేణి రాజయ్య(50) మత్స్యకారుడు శనివారం చేపలు పట్టేందుకు గ్రామంలోని పిల్లి వాగు చెక్ డ్యాం వద్దకు వెళ్లారు. చేపలు పట్టే క్రమంలో నీటిలో విషపురుగు కుట్టినట్లుగా అనుమానం కలిగి, నీటి నుండి బయటకు రావడంతో నోటిలో నుండి నురగరావడం గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే, 108 అంబులెన్సులో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే ఆయన మరణించినట్లు నిర్ధారించారు. మృతుడి కుమారుడు పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తిప్పరవేణి రాజయ్య అకాల మరణంతో గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు.



## పారదర్శకతతో సేవలు అందిస్తా

సిద్ధిపేట రూరల్ , ఏప్రిల్ 25 , (ప్రజాజ్యోతి):ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, కార్యాలయంలో పారదర్శకతతో సేవలు అందించే దిశగా కృషి చేస్తానని నూతన ఎమ్మార్వో రహమాన్ హామీ ఇచ్చారు.బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో రూరల్ మండలానికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎంఆర్వో అబ్దుల్ రెహమాన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు .మండల పరిధిలో ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు, రెవెన్యూ సేవలు వేగవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు ఎంఆర్వోను కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మండల అభివృద్ధి కార్యక్రమాలలో పరస్పర సహకారం అందిస్తూ ముందుకు సాగాలని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్తినేని రాజు, దుర్గం రాజు, మండల ప్రధాన కార్యదర్శి బోయిని సురేష్, మండల నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



సిద్ధిపేట రూరల్ , ఏప్రిల్ 25 , (ప్రజాజ్యోతి): సిద్ధిపేట రూరల్ మండలం లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ అ బ్దుల్ రెహమాన్ను శనివా రం కాంగ్రెస్ పార్టీ నాయ కులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, మండల అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించారు.ప్రజలకు సంబంధించి రెవెన్యూ సమస్యలు, భూ వ్యవహారాలు వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆదివాసి ఇంచార్జి బండి శివకుమార్, ఎస్సీ సెల్ జిల్లా ఇంచార్జి కోదాది రమేష్, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు గ్యార రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేతలు

### పెండింగ్ పనులపై నిధుల కోసం విజ్ఞప్తి - సానుకూలంగా స్పందించిన మంత్రి

దౌల్తాబాద్, ఏప్రిల్ 25: ( ప్రజా జ్యోతి) జిల్లా అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల ఆలస్యం, మౌలిక సదుపాయాల కొరత, రహదారుల దుస్థితి, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు వంటి అంశాలను వివరించారు. అలాగే ఇప్పటికే ఆమోదం పొందిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పెండింగ్లో ఉన్న పనులకు తక్షణం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయాలపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ, సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి,సర్పంచులు బొక్కల నాగరాజు, పెరుమాండ్ల నర్సింలు, గణేష్ పంచమి, సీనియర్ నాయకులు దుభాషి భాస్కర్ తదితరులున్నారు.







## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### సర్పంచ్ మయోజి పద్మ బుచ్చి వీరయ్య



నంగునూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ మయోజి పద్మ బుచ్చివీరయ్య లు అన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న గృహ వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని నాలుగవ వార్డులో 25 హెచ్ పి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కృషి చేస్తాన్నారు గ్రామంలో ఏది అవసరం ఉన్న హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్మెన్ మహేష్, నాయకులు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి గార్లపాటి సుధాకర్ రెడ్డి నర్మెట్ట పరిషరాములు బందారం భరత్, భరత్ రెడ్డి, వార్డు సభ్యుడు వెంకట్ రెడ్డి విద్యుత్ సిబ్బంది మహేందర్ రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో గొర్రెల కాపరి ఆత్మహత్య

### కుటుంబ సభ్యులకు కేసు నమోదు

### దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజు వెల్లడి



దుబ్బాక ప్రతి నిధి, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి): చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, అప్పుల బాధతో జీవితం మీద విరక్తి చెందిన గొర్రెల కాపరి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మం డలం పెద్దగుం డవెల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఈ దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన చిగురు వెంకటి (46) గొర్రెలను మేపుతూ భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలం నుంచి కొన్ని మేకలు, గొర్రెలు అనారోగ్యంతో చనిపోవడంతో, ఆర్థికంగా నష్టపోయాడు.దీంతో కుటుంబ పోషణతో పాటు మేకలు కొనేందుకు చేసిన అప్పులు పెరిగాయి.దానితో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళన చెందాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజా మున వెంకటి గ్రామ శివారులో ఒక వ్యవసాయ భూమిలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొంత సమయం తర్వాత జరిగిన ఘటనను గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం



సిద్ధిపేట, ఏప్రిల్ 25 , (ప్రజాజ్యోతి):గ్రామదేవతలైన పెద్దమ్మ- పెద్దిరా జుల దివ్య కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, సిద్దిపేట నియోజక ఇంచార్జ్ పూజల హరికృష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు కోరారు.కార్యక్రమానికి ముందు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూజల హరికృష్ణ నీలం మధును శాలువాతో సన్మానించారు. అనంతరం సిద్దిపేట పదవ వార్డులో చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో పాల్గొని సంప్రదాయ పద్ధతుల్లో జరిగిన వేడుకలను దర్శించారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ మహోత్సవంలో నేతలు ప్రజల శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలిముద్దీన్ అహ్మద్, కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, డిసిసి మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజాల గోపిక్రిష్ణ,రాజబాహదూర్ రెడ్డి,వాహబ్,రషద్,కొత్త మహిపా ల్ రెడ్డి,ఎర్ర మహేందర్,ఎల్ల శ్రీనివాస్ రెడ్డి,పంతం శ్రీనివాస్ వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు,బిక్షపతి,బర్మా రాములు,అంజి రెడ్డి,రాము లు ,బుగ్గ రాజేశ్వేరా చైర్మన్ కరుణాకర్ భాగన్న,వైస్ చైర్మన్ లు వంశీ, టెంపుల్ డైరెక్టర్ ఉప్పెరెట్ల సంతోష,వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా పవన్,ఏరాబోలు రాజి రెడ్డి,అనిల్ రెడ్డి ప్రవీణ్,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.